జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం | 12 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 6

## విద్యార్థులు ఇష్టపడి చదువుకోవాలి

- విద్యార్థులు చిన్ననాటి నుండి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి
- లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలి
- విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందజేయాలి
- మౌలిక వసతులు కల్పించాలి
- విద్యార్థుల పట్ల విద్యలోనూ భోజనంలోనూ మౌలిక వసంతల కల్పనా లో నిర్లక్ష్యం వహించవద్దు

అదనపు కలెక్టర్ బిఎస్ లతా



2 లో...






## హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి పై..

ప్రజాజ్యోతి కథనానికి స్పందన

2 లో..

# కలెక్టర్ సీరియస్

**ఫోర్ మెన్ కమిటీ తో విచారణకు ఆదేశాలు**

హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సీరియస్ అయ్యారు. ప్రజా జ్యోతి దినపత్రికలో మంగళవారం ప్రచురితమైన "పేరుకే పెద్దాసుపత్రి" అని శీర్షిక ప్రచురితమైన వార్తా కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు.

◆ హుజురాబాద్, ప్రజాజ్యోతి

## రైతాంగ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- సంక్షేమ పథకాల అమలుకు కృషి
- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు
- ఉమ్మడి రాష్ట్రంలో జగిత్యాల అన్ని రంగాలలో అభివృద్ధి
- రైతుల సంక్షేమం కోసం రూ లు 21 వేల కోట్లతో రుణమాఫీ..
- ప్రతిపక్ష పార్టీలు మాటలు కాదు.. చేతల్లో చూపించాలి

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



*జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 11 ప్రజాజ్యోతి:*

రైతాంగ సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో మంగళవారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం ఎంతో వెనుకబడి పోవడమే కాకుండా, అప్పుల రాష్ట్రంగా

మిగతా 2 లో...

## ప్రశ్నించే గొంతుకలు కాదు, పరిష్కరించే నాయకులు కావాలి

మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి


ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



2 లో...

## `ప్రజాజ్యోతి' ఎఫెక్ట్...

## జమ్మికుంట లో అమలు కాని ఎన్నికల కోడ్...... కథనానికి స్పందన..



*జమ్మికుంట, ఫిబ్రవరి11, ( ప్రజాజ్యోతి ):*

జమ్మికుంట పట్టణంలో ఎన్నికల కోడ్ అమలు కావడం లేదని ప్రజా జ్యోతి వార్తాపత్రికలో మంగళవారం వచ్చిన కథనానికి అధికారులు స్పందించి పట్టణంలోని ఫ్లైఓవర్ పిల్లర్లకు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంటించినటువంటి ఫ్లెక్సీ స్టిక్కర్ ని పూర్తిగా తొలగించి కనిపించకుండా కలర్ కోటింగ్ వేపించారు.. దీనితో ప్రజాజ్యోతి వార్త పత్రిక లో రావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలోని ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది..పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ లలోని అన్ని నియోజకవర్గాల్లో జరుగనున్నాయి.. ఈ నేపథ్యంలో ఎలక్షన్ కూడా అమల్లో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి ఫ్లెక్సీ స్టిక్కర్ ని తొలగించకుండా

మిగతా 2 లో...



## హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి పై కలెక్టర్ సీరియస్

*హుజురాబాద్, ఫిబ్రవరి 11, ప్రజాజ్యోతి :*

హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సీరియస్ అయ్యారు. ప్రజా జ్యోతి దినపత్రికలో మంగళ వారం ప్రచురితమైన "పేరుకే పెద్దాసుపత్రి" అని శీర్షిక ప్రచురితమైన వార్తా కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. హుజరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలను విచారణ చేసేందుకు నలుగురు సభ్యులతో కూడిన విచారణ కమిటీని ఏర్పాటు చేసి విచారణకు ఆదేశాలు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఫోర్ మెన్ కమిటీ మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రి లోని రికార్డులను పరిశీలించారు. ఆస్ప త్రిలోని అన్ని విభాగాలకు చెందిన రికార్డులను పరిశీలించి తుది నివేదికను కలెక్టర్ కు అందజేస్తామని విచారణ కమిటీ సభ్యులు తెలిపారు. విచారణలో పూర్తి పారదర్శకత తో వ్యవహరించి నిజాలను నిగ్గు తెలుస్తామని వారు తెలి పారు. ఈ విచారణలో విచారణ కమిటీ సభ్యులు కరీంనగర్ సివిల్ ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ నవీన, డాక్టర్ రవి ప్రవీణ్ రెడ్డి, ఏవో అహ్మద్, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ లు ఉన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఎంహెచ్ ఓ వెంకటరమణ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులను ప్రవేట్ ఆసుపత్రులకు రిఫర్ చేసే వైద్యు లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ చందు, జిల్లా ఆరోగ్య బోధ కులు పంజాల ప్రతాప్ లు ఉన్నారు.

## `ప్రజాజ్యోతి వార్త ' ఎఫెక్ట్...

(మొదటి పేజీ తరువాయి...)

వదిలివేయడంపై పట్టణ ప్రజలలో అధికార పార్టీ కాబట్టి తీసివేయకుండా స్వతంత్ర అభ్యర్థుల ఫ్లెక్సీలను మాత్రమే తీసివేయడం వెనుక పలు అనుమా నాలు ఉన్నాయని గుసగుసలాడడంతో గమనించిన ప్రజా జ్యోతి ప్రతినిధి వార్తాపత్రికలో కథనాన్ని ప్రచురించారు.. దీంతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం మంగళవారం వాటిని పూర్తిగా తొలగించారు..ఫిబ్రవరి13 లోపు ఉపసంహరణ గడువు, ఫిబ్రవరి 27న ఉదయం 8గంటల నుండి 4గంటల వరకు పోలింగ్ ఉండనుంది.... ఇప్పటికే ఎమ్మెల్సీ స్థానాల పరిధి లోని తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను కేంద్రం ఎన్నికల సంఘం ప్రకటించింది...

## విద్యార్థులు ఇష్టపడి చదువుకోవాలి



*జగిత్యాల బ్యూరో, ఫిబ్రవరి11, (ప్రజాజ్యోతి):*

విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఇష్టపడ్ చదువు తూ లక్ష్య సాధ నకు నిరంతరం కృషి చేయాలని అప్పుడే విజయం సొంతం అవుతుందని అదనపు కలెక్టర్ బిఎస్ లత విద్యార్థులకు సూచించారు జగిత్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళా శాల జగిత్యాలను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ డి. ఎస్. లత ,జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి రాజుకుమార్ సందర్శించారు. ఈ సందర్భ నలో భాగంగా మదన పాలెం టు పిఎస్ లతా కళాశాల విద్యార్థినులతో సమావేశమై వారికి తమ అమూల్యమైన సందేశాన్ని ఇస్తూ... మహిళా విద్యా ఆవశ్యకతను, వసతి గృహాలలో నివసించడం వలన కలిగే ప్రయోజనాలను మరియు లక్ష్య సాధనకు కృషి చేయాలని తమ సందేశంలో తెలియజేస్తూ, విద్యార్థులచే పై విషయం పై తమ అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు లక్ష్యం ఏర్పాటు చేసుకుని విజయ సాధనకు నిరంతరం కృషి చేయాలని అప్పుడే తల్లిదండ్రుల కలలు ఉపాధ్యాయుల ఆశలు నెరవేరుతా యని పేర్కొన్నారు. విజయం సాధించి ఉన్నత స్థానంలో ఉన్నప్పుడు ఎవరి కైనా ఉద్యోగ పరంగా, ఆర్థికపరంగా, మటపరంగా, సాయ సహకారాలు చేసే అవకాశాలు ఉంటాయని ప్రతి ఒక్కరు లక్ష్యసాధన కృషి చేసి విజయం సాధించాలని పేర్కొన్నారు అనంతరం జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి శ్రీ రాజ్ కుమార్ మాట్లాడుతూ, తాను సాంఘిక సంక్షేమ గుకులంలోనే చదు వుకున్నానని, గురుకుల విద్యాలయంలో విద్యను అభ్యసించడం వలన కలిగే ప్రయోజనాలను తమ స్వా అనుభవాలతో వివరించారు. అనంతరం వసతి గృహంలోని భోజన ఏర్పాట్లను పరిశీలించి, కామన్ మెనూ డైట్ ను అడిగి తెలుసుకొని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి గనుక శ్రీలత, వైస్ ప్రిన్సిపాల్ అమృత కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకలు కాదు, పరిష్కరించే నాయకులు కావాలి

### మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

### ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

*కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 11, (ప్రజాజ్యోతి)*



కాంగ్రెస్ పార్టీతోనే ఉద్యోగ నిరుద్యోగ పట్టబద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని కరీంనగర్, అదిలా బాద్,నిజామాబాద్, మెదక్ పట్టభ ద్రుల కాంగ్రెస్ అభ్యర్థి వూటుకూరి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.మంగళ వారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో పలువురు పట్టభద్రులను కలసి రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టబద్రుల ఎమ్మెల్యే ప్రచారంలో భాగంగా తాను ఉమ్మడి నాలుగు జిల్లాలలో పర్యటిం చడం జరిగిందని, చాలా సమస్యలు తన దృష్టికి వచ్చాయని తన పర్యట నలో వచ్చిన సమస్యలు ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటన్నిటి పరిష్కరిస్తా నని పేర్కొన్నారు. పట్టభద్రులకు ప్రశ్నించే గొంతులు అవసరం లేదని సమస్యలు పరిష్కరించే సత్తా ఉన్న నాయకులు కావాలని వెల్లడించారు.వి ద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తనకు రానున్న ఎమ్మెల్సీ ఎన్ని కల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథ కాలను యువత ఎప్పటికప్పుడు ప్రజ ల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన యేడాది కాలంలోనే నిరు ద్యోగ యువతకు 55 వేల ఉద్యోగాలు ఇచ్చి వారికి భరోసా కల్పించారని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు తాను కృషి చేస్తానని పేర్కొన్నారు.



# రైతాంగ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

సంక్షేమ పథకాల అమలకు కృషి మారిందని ,రైతులు, ఉద్యోగులు, నిరు ద్యోగులు , ఎన్నో రకాల ఇబ్బందులు గురయ్యారని పేర్కొన్నారు. బీ ఆర్ ఎస్ నాయకులు అభివృద్ధి గురించి మాట్లాడటం విస్మయం కలిగిస్తోంద న్నారు. ప్రభుత్వ విధాన నిర్ణయాల్లో భాగంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్, మెడి కల్ కాలేజీని బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని దాంతో జగిత్యాల జిల్లా కేంద్రం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది కాబట్టి చేశారని చెప్పారు. బీ ఆర్ ఎస్ పాలనలో బోర్న పల్లి వంతేన నిర్మాణం అయినప్పటికీ దాన్ని తెరపైకి తీసుకు వచ్చింది నేనే నని జీవన్ రెడ్డి తెలిపారు. హైదరా బాద్ లో మినహా రాష్ట్రంలో జగిత్యాల లో 4వేల ఇళ్లు బీ ఆర్ ఎస్ కేటాయించి నప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో4 వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నాంది పలికింది నేనేనని పేర్కొన్నారు. ఇళ్లు లేని నిరుపేదలకు రెండు దశాబ్దాల క్రితం టీ ఆర్ నగర్లో ఇళ్లు కేటాయించిన ఆయన గుర్తు చేశారు. బీ ఆర్ ఎస్ పాలనలో ఇళ్ల నిర్మాణం కోసం ఒక్క ఎకరం కూడా భూమి సేకరించలేదని, కాంగ్రెస్ పార్టీ హయాంలో స్థల సేకరణ చేసి, ఇంది రమ్మ గృహ నిర్మాణం చేపట్టినట్లు తెలి పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 4వేల డబుల్ బెడ్రూమ్ ఇళ్లకు కేటాయించిన నిధుల్లో సగం కేటాయించిన ఇంది రమ్మ ఇళ్లు పూర్తి అయ్యేవని అన్నారు. రొల్ల వాగు నిర్మాణ వ్యయం రు.60 కోట్ల నుండి 130 కోట్లకు పెరిగిందని, రొల్లవాగు మరో కాళేశ్వరంగా మారిం దని ఆరోపించారు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వం విధాన పరమైన అభివృద్ధి మినహా చేసింది ఏమీ లేదని చెబుతూ ఎక్కడాలెనీ విధంగా జగిత్యాల లో ప్రత్యేకంగా జేఎన్టియు కాలేజీ, వ్యవ సాయ కలశాల ఏర్పాటు, తెలంగాణ ప్రాంతానికి చెందిన న్యాక్ శిక్షణ కేంద్రం రీజినల్ ట్రెయింటింగ్ సెంటర్ ను జగిత్యాల లో ఏర్పాటు చేసిన అని గర్వంగా చెబుతున్నానని పేర్కొ న్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రతి రోజూ తాగు నీరు సరఫరా, రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా రు.200 లకే నల్లా కనె క్షన్ అమలు చేసింది జగిత్యాల లో మాత్రమేనని చెప్పారు. ప్రతి గ్రామంలో శుద్ధి చేసిన నీటిని అందిం చేలా ఏర్పాటు చేసి, మామిడి మార్కెట్ ఏర్పాటు చేసేందుకు 25ఎక రాలు కేటాయింపు చేశామన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా జగిత్యా లలో చిరు వ్యాపారులకు లబ్ధి చేకూ ర్చేలా తాయి బజార్ చిట్టి తొలగించి ఆదర్శంగా నిలిచామన్నారు. జగి త్యాల నియోజకవర్గంలో అన్ని గ్రామా లకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించా మని జీవన్ రెడ్డి తెలిపారు. జగిత్యాల లో 1994 లో 40 ఫీట్లు ఉన్న యవర్ రోడ్డు ను 60 ఫీట్లు పెంచామని, పెరి గిన రద్దీ తగ్గేలా బైపాస్ రోడ్డు ఏర్పాటు చేసినట్లు జీవన్ రెడ్డి వివరించారు. యావర్ రొడ్డును 100 ఫీట్లు విస్తరిం చాలని అప్పటి మున్సిపల్ ప్రతిపాదిం చిందని, యావర్ రోడ్డు కేవలం ప్రభుత్వ కార్యాలయాల వద్ద మాత్రమే బీ ఆర్ ఎస్ హయాంలో విస్తరించారని కలమడుగు– కమ్మునురు వంతెన నిర్మాణం చేపట్టిన. వి.వి రావు పేట వంతెన నిర్మాణం చేశామని తెలిపారు. రుణమాఫీ అంశం బీజేపీ ఎజెండా లో లేదుని విమర్శించారు. బీ ఆర్ ఎస్ పార్టీ రుణ మాఫీ విడతల వారీగా చేయడంతో అది వడ్డీ పథకంగా మారిందని ఏద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతుల సంక్షేమం కోసం రెండు లక్షల మాఫీ చేసేందుకు 21 వేల కోట్లు ఖర్చు చేసిందని, రుణ మాఫీ ఇంకా చేయాల్సి ఉందన్నది వాస్తవమే నని, మిగిలిన రైతులకు కూడా మాఫీచే యాలనే సంకల్పంతో కాంగ్రెస్ ఉంద నన్నారు. రైతులను ఆదుకోవాలని రైతు బంధు పంటకు 7500 ఇవ్వాలని సంకల్పించి, ఏవిధమైన ఆంక్షలు లేకుండా సాగు యోగ్యమైన భూమికి రైతు బంధు ఇస్తున్నామని తెలిపారు. వ్యవసాయ కూలీల సంక్షేమం కోసం గతంలో ఎవరు ఆలోచించని విధంగా ఇందిరా ఆత్మీయ భరోసా కింద అంద జేస్తున్నమన్నారు. గత ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వాలనే ఆలోచన కూడా చేయ లేదని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హతకు అనుగుణంగా ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు. గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను కొనసాగిస్తూనే కాంగ్రెస్ ప్రభుత్వం నూతన పథకాలు అమలు చేస్తున్నా మని తెలిపారు.నాయకుడికి అభివృద్ధి చేపట్టాలనే ఆలోచన ఉండాలి కానీ మాటలు, విమర్శలకే పరిమితం కాకుండా అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయాలని హితవు పలికారు. జగిత్యాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని, ఉమ్మడి రాష్ట్రంలోనే జగి త్యాల అభివృద్ధిలో రోల్ మోడల్ గా నిలిచిందని జీవన్ రెడ్డి వివరించారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, కల్లేపల్లి దుర్గయ్య, గాజుల రాజేందర్, ధర రమేష్ బాబు, మసర్తి రమేష్,అల్లాల రమేష్ రావు,చందా రాధాకిషన్, దేవేందర్ రెడ్డి, పిప్పరి అనిత, లక్ష్మణ్ రావు, బీరం రాజేష్, నల్ల స్వామి రెడ్డి,బేతి పూర్ణచందర్ రెడ్డి, ముఖేష్ ఖన్నా, రజి నీకాంత్,మున్నా, తదితరులున్నారు.

# సివిల్స్ అభ్యర్థులకు మాక్ ఇంటర్వ్యూ



**గోదావరిఖని , ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి)**

ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ మౌఖిక పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులకు హైదరాబాదులో మాకు ఇంటర్వ్యూ నిర్వహించారు.ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పర్యవేక్షణలో సింగరేణి భవన్ లో సీనియర్ అధికారులు ఇంటర్వ్యూ నిర్వహించారు.సింగరేణి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ ప్రిలిమినరీ ఉత్తీర్ణులైన వారికి రూ.లక్ష ప్రోత్సాహం,మెయిన్స్ లోనూ విజయం సాధించిన వారికి మరో రూ.లక్ష ప్రోత్సాహాన్ని అందించిన విషయం తెలిసిందే.ఈ పథకంలో భాగంగానే ఇంటర్వ్యూలకు ఎంపికైన వారికి మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించి వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.ఇందుకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మార్గనిర్దేశంలో సీనియర్ అధికారుల నేతృత్వంలో నమూనా మౌఖిక పరీక్షలను నిర్వహిస్తున్నారు.అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు 15 రోజుల నుంచి ఆన్లైన్ పద్ధతిలో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నారు.వీటిల్లో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్,కామారెడ్డి ఎస్పీ సింధూ శర్మ ప్యానెల్ సభ్యులుగా వ్యవహరించారు.హైదరాబాద్ సింగరేణి భవన్ లో రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా,సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్,ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్,తెలంగాణ ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ,హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్యానెల్ లో మాక్ ఇంటర్వ్యూలు జరిగాయి.ప్యానెల్ సభ్యులు ఒక్కొక్క అభ్యర్థిని వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగారు.అనంతరం తుది ఇంటర్వ్యూను ఎలా ఎదుర్కోవాలి అన్న అంశంపై పలు కీలకమైన సూచనలు చేశారు.ఆత్మ విశ్వాసంతో సిద్ధం కావాలని,సందేహాలను నివృత్తి చేయడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని భరోసా ఇచ్చారు.అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు రానున్న రోజుల్లో మరిన్ని మాక్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.ఈ సందర్భంగా మాక్ ఇంటర్వ్యూల్లో పాల్గొన్న అభ్యర్థులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమను ప్రోత్సహించడం కోసం రెండు విడతలుగా ఆర్థిక సాయం చేయడమే కాకుండా ఇప్పుడు మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించడం,తెలంగాణ భవన్ లో ఉండటానికి ఏర్పాట్లు చేయడానికి ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# జనక్ ప్రసాద్ నీ విమర్శించే నైతిక హక్కు రాజిరెడ్డికీ లేదు

**– ఐఎన్టీయూసీ ఆర్జీ–3 ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి**



**రామగిరి, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):**

జనక్ ప్రసాద్ నీ విమర్శించే నైతిక హక్కు మిర్యాల రాజిరెడ్డి కీ లేదనీ ఐఎన్టీయూసీ ఆర్జీ–3 ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి మంగళవారం సెంటినరి కాలనీ లోని శ్రీపాద ఐఎన్టీయూసీ భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అన్నారు. సింగరేణిలో రాజిరెడ్డి నేతృత్వంలో అవినీతి చెప్పలేని స్థాయిలో పెరిగిందని, అనుబంధ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులే బీఆర్ఎస్ పార్టీకి, టీబీజీకేఎస్ లకు రాజిరెడ్డికి సంబంధం లేదని పత్రికల్లో బహిరంగ ప్రకటించిన కూడా తనకు తానే టీబీజీకేఎస్ ప్రెసిడెంట్ గా ప్రకటించుకోని ఊరేగుతున్నాడంటూ దుయ్యబట్టారు. కార్మిక నాయకునిగా కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో కార్మికుల సంక్షేమానికి పాటుపడకుండా స్వీయ రక్షణకు ప్రాధన్యతానీచ్చిన నీకు, ప్రతిరోజు సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి కరుణ వ్యాధితో బాధపడుతున్న కార్మికుల కుటుంబాలను కాపాడిన జనప్రసాద్ కి నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని ఎద్దేవా చేశారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల బతుకులు బాగుపడాలనే సదుద్దేశంతో కార్మిక వర్గ అనుభవ నాయకుడు కావాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనక్ ప్రసాద్ నీ పై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల కమిటీ చైర్మన్ నియమించారన్నారు. ఎన్నికైన ఏడాది కాలంలోనే 40 కార్మిక హక్కులను, కాంట్రాక్టు కార్మికులకు దసరా బోనస్ సాధించారనీ తెలీపారు. ఇకనైనా జనక్ ప్రసాద్ నీ విమర్శించే స్థాయి రాజిరెడ్డిది కాదని గుర్తేరగాలని హితావు పలికారు. ఈ కార్యక్రమం లో కేంద్ర్ కార్యదర్శి గడ్డం తిరుపతి, ఉయ్యాల కుమార స్వామి, బ్రాంచ్ కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు, సందెల కుమార్, పిట్ కార్యదర్శులు ఓసీపీ–1 వెంకటస్వామి, ఓసిపి–2 ఆర్.మనోహర్, కే.ఎన్ చారి, ఏఎల్పి మందల కొమురయ్య, సర్వన్, రవి తదితరులు పాల్గొన్నారు.

# సామజిక మద్యమంలో వైరల్ అయినా రత్నాపూర్ పైలెట్ ప్రాజెక్ట్ పై పోస్ట్

**– పథకాలను ఎరా చూపి భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారంటూ**

**– సామాజిక మద్యమం వేదికగా ప్రశ్నించిన బిజెపి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్**

**రామగిరి, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డ్, రైతు భరోసా ఈ నాలుగు పథకాలను, రాష్ట్రం లోని మండలల్లో ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా జనవరి 26 న రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించారు. అందులో భాగంగా రామగిరి మండలంలో రత్నపూర్ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసి ఈ నాలుగు పథకాలు సంబంధించి అర్హులందరికి అధికారులు మంజూరు పత్రాలను అందజేశారు. కాగ రత్నాపూర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది., గ్రామ పంచాయతీ పరిధిలోని మేడిపల్లి శివారులో గల భూములను లాక్కునెందుకేనా అనీ, ఈ నాలుగు సంక్షేమ పథకాలను ఎరగా చూపిస్తూ గ్రామ రైతులను, ప్రజలను మోసం చేస్తున్నారనీ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ సామాజిక మాధ్యమం వేదికగా పలు ప్రశ్నలను లేవనెత్తుతు పోస్ట్ చేశాడు. ఆయన చేసిన పోస్ట్ ఒకవేళ అబద్ధమైతే కాంగ్రెస్ నాయకులు భూములు ఎక్కడికి పోవు అని హామీ ఇస్తూ ప్రెస్ నోట్ విడుదలనీ డిమాండ్ చేసారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటిస్తే, మంథని నియోజకవర్గం లోని ఒక గ్రామమైన రత్నాపూర్ గ్రామానికే 330 పైచిలుకు ఇండ్లను కేటాయిస్తే మంథని నియోజకవర్గంలోని మిగతా గ్రామాల పరిస్థితి ఏంటో నాయకులు చెప్పలని, రత్నాపూర్ గ్రామానికి రైతులు గతంలో ఇదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో తాము సాగు చేసుకునే సుమారు 180 ఎకరాల భూములను కోల్పోయామని గుర్తు చేసుకుంటున్నారనీ, మళ్లీ అదే కాంగ్రెస్ ప్రభుత్వం నేడు, లాక్కున్న భూములు పోగా మిగిలిన కొద్దో గొప్ప ఉన్న భూములను కూడా లాక్కుంటుందేమోనని భయభ్రాంతులకు గురవుతున్నారనీ, ఇప్పుడు భూమి విషయం గ్రామంలో పెద్ద చర్చనీయాంశం కాగ, కాంగ్రెస్ నాయకులు ఏమి జవాబు ఇస్తారోనని ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందనీ పోస్టులో వ్రాసుకోవచ్చారు. ఎర గా చూపిస్తున్న ఈ పథకాలు ప్రొసీడింగ్ కాపీలకే పరిమితం కానున్నాయనీ, రెండు రోజుల్లో ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ వస్తుందని ముందే తెలిసి జనవరి 26వ తేదీన ముఖ్యమంత్రి ఈ పథకాలను ప్రారంభించడంలో మతలబు ఏమిటో కాంగ్రెస్ నాయకులు చెప్పగలరా అని ఈ పోస్టు లో ప్రశ్నించారు.

# అధ్యయనం..అవగాహన

**కొడిమ్యాల,ఫిబ్రవరి 11,(ప్రజాజ్యోతి):**

బాబు జగజ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు తమకు నిర్దేశించిన గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్ర మం(రావెప్)లో భాగంగా కొడిమ్యాల మండలం పూడూర్ గ్రామంలోని రైతు వే దికలో భాగస్వామ్యం గ్రామీణ అంచనా నిర్వహించారు.ఇందులో భాగంగా గ్రా మపటం,వ్యవసాయ కాలచక్రం,కాలక్రమం,చపాతీ పటం మొదలైనవి వేసి రైతులకు వివరించడం జరిగింది.కార్యక్రమంలో ఏవో జ్యోతి,ఏఈవో రాజేష్,గ్రీష్మ,శ్రీలత, రైతులు పాల్గొన్నారు.



# కోనో కార్పస్ చెట్ల నరికివేత

**వీటితో మనుషులకు శ్వాస కోశ వ్యాధులు**



**జమ్మికుంట, ఫిబ్రవరి11, (ప్రజాజ్యోతి ):**

జమ్మికుంట నుంచి హుజూరాబాద్ కి వెళ్లే ప్రధాన రహదారిలో డివైడర్ల మధ్య ఏపుగా పెరిగిన కోనో కార్పస్ చెట్లను మున్సిపల్ అధికారులు మంగళవారం తొలగించారు.. వీటితో మనుషులకు శ్వాస కోశ వ్యాధులు సంభవిస్తాయని, హానికరమైన ఈ చెట్లను నటవద్దని కోరారు.. డివైడర్ల వద్ద యూటర్న్ తీసుకుంటుంటే ఈ చెట్ల వల్ల ఎదురుగా వచ్చే వారు కనిపించగా యాక్సిడెంట్ లు జరిగి ప్రాణ నష్టం కూడా సంభవించింది.. పలువురు ఫిర్యాదుల నేపథ్యంలో ఎట్టకేలకు మున్సిపల్ సిబ్బంది చెట్లను నరికివేశారు. దీనిపై స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# నూతన డైరెక్టర్లను శుభాకాంక్షలు తెలిపిన మిర్యాల రాజిరెడ్డి



**రామగిరి, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):**

సింగరేణి సంస్థలో నూతనంగా ఎన్నికైన ఇద్దరు డైరెక్టర్లను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి సెంట్రల్ కమిటీ నాయకులతో కలిసి హైదరాబాదులోని సింగరేణి భవన్ ప్రధాన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. డైరెక్టర్ ఆపరేషన్ గా ఎన్నికైన ఎల్వీ.సూర్యనారాయణ, ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ డైరెక్టర్ గా నియమింపబడిన కొప్పుల వెంకటేశ్వర్లను వారి వారి చాంబర్లలో కలిసి శాలువాతో సత్కరించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పింగిలి సంపత్ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి, బోయినపల్లి శ్రీకాంతరావు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓటర్ల జాబితాల పరిశీలన

**అభ్యంతరాలుంటే ఫిబ్రవరి 13 వరకు స్వీకరణ**

**ఫిబ్రవరి14న అభ్యంతరాల పరిష్కరణ**

**జమ్మికుంట, ఫిబ్రవరి11, (ప్రజాజ్యోతి ):**



తెలంగాణ రాష్ట్రంలో మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల – ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మంగళవారం ముసాయిదా ఓటర్ల జాబితాను ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కోసం అధికారులు ఓటర్ల జాబితాలు, వాటికి అనుగుణంగా పోలింగు కేంద్రాల ఎంపిక ముసాయిదాలను సిద్ధం చేశారని, ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను స్వీకరించి, వాటి పరిష్కారం అనంతరం తుది జాబితాను వెలువరిస్తారని తెలిపారు... ఎంపీటీసీ, జడ్పీటీసీ పోలింగు కేంద్రాలకు సంబంధించి అభ్యంతరాలుంటే ఈ నెల 13వ తేదీ వరకు వాటిని స్వీకరించి..14న పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులు బీనవేని రాజమణి,మంగళంపల్లి సరితా పాల్గొన్నారు.

## సైన్స్ టాలెంట్ పరీక్షల్లో తృతీయ బహుమతి



**చొప్పదండి, ఫిబ్రవరి 11 ( ప్రజా జ్యోతి ):**

జిల్లా భౌతికశాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో నేషనల్ సైన్సు దినోత్సవం పురస్కరించుకొని సైన్స్ టాలెంట్ పరీక్షలు జిల్లా కేంద్రం లోని కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్నకొండ విద్యార్థి గడ్డం రామ్ చరణ్ రెడ్డి తృతీయ స్థానంలో నిలిచి జిల్లా విద్యాశాఖ అధికారి సి.హెచ్.వి.ఎస్.జనార్దన్ రావు చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్నాడు. రామ్ చరణ్ రెడ్డిని, పాఠశాల లో ఫిజికల్ సైన్సు బోధించి విద్యార్థిని గైడ్ చేసిన ఉపాధ్యాయురాలు బలుమూరి హరిత లను పలువురు అభినందించారు. జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్లు కర్ర అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, భౌతిక శాస్త్ర జిల్లా ఫోరం అధ్యక్షుడు ఏ .దామోదర్ , జిల్లా సెక్రెటరీ రామ్ కిరణ్ , ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్, పాఠశాల ఇంచార్జ్ హెడ్మాస్టర్ పి. లక్ష్మణ్ కుమార్ ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

**మండల అధ్యక్షుడు మిర్యాలకార్ బాలాజీ**



**కోనరావుపేట ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి ):**

బిజెపి కోనరావుపేట మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో ధర్మారం గ్రామంలో పార్టీ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ పార్టీ ఆదేశానుసారం రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో పార్టీ ప్రకటించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్యను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. జరగబోయే ఎన్నికల దృశ్య పార్టీ కార్యకర్తలకు నాయకులకు దిశ నిర్దేశం చేశారు. అన్ని గ్రామాలలో ఉన్న పట్టభద్రులను కలిసి ఓటును అభ్యర్థించేందుకు వివిధ గ్రామాల వారిగా ఇన్చార్జిలను నియమించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఎడ్ల సుధాకర్ మరియు చింతల పర్షా రాములు, కోశాధికారి మైలారం వెంకటేష్, కార్యదర్శి వేల్పుల తిరుపతి, మండల కార్యవర్గ సభ్యులు అనవేని రాములు సీనియర్ నాయకులు అంబోజీ లక్ష్మీ నారాయణ, ముష్ణం శ్రీనివాస్, బొల్లారం తిరుపతి, బూత్ అధ్యక్షులు శక్తి కేంద్రం ఇంచార్జీలు ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు నియమించిన ఇన్చార్జిలు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యాచరణ కార్యక్రమంలో దిశా నిర్దేశం చేసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

**జగిత్యాల,ఫిబ్రవరి 11, (ప్రజాజ్యోతి ).**

మంగళవారం రోజు భారతీయ జనతా పార్టీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ జగిత్యాల్ నియోజకవర్గం కార్యాచరణ కార్యక్రమంలో ఎక్స్ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ వారితో కలిసి పాల్గొని దిశా నిర్దేశించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్:– బోగ శ్రావణి.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నలువాల తిరుపతి, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివం, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జిల్లా కోశాధికారి దశరథ్ రెడ్డి, జగిత్యాల రురల్ మండలం అధ్యక్షులు రమేష్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబరి కళావతి,మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మమత మరియు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జిలు మరియు జిల్లా పట్టణ పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం

**విద్యాసంస్థల అధిపతిగా నరేందర్ రెడ్డి ఎదిగిన తీరు యువతకు ఆదర్శం**

**మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 11, (ప్రజాజ్యోతి )**





త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాలలో బోధనా, బోధనేతర సిబ్బందితో నిర్వహించిన సమాశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం పట్టభద్రులంతా కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు.పట్టభద్రుల సమస్యలపై పరిపూర్ణ అవగాహన కలిగిన నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీగా వారి సమస్యలు పరిష్కరిస్తారనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. పట్టభద్రుల సమస్యలు పరిష్కరించడం ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విద్యారంగాన్ని భ్రష్టుపట్టించిందని, ఉపాధ్యాయ నియామకాలు చేపట్టక నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదికే 56 వేల ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిందని పేర్కొన్నారు. విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలే కాకుండా పట్టభద్రుల సమస్యలు తెలిసిన నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అసవరం మనందరిపై ఉందన్నారు. ఒక అధ్యాపకునిగా జీవితాన్ని ప్రారంభించిన నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధిపతిగా ఎదిగిన తీరు యువతకు ఆదర్శమని కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు.

**నిరుద్యోగులకు అండగా ఉండేందుకే రాజకీయాల్లోకి నరేందర్ రెడ్డి**

పట్టభద్రుల సమస్యల పరిష్కారం తో పాటు, నిరుద్యోగులకు అండగా ఉండేందుకు రాజకీయాల్లోకి వస్తున్నట్టు వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధిగా పోరాడుతానని, నిరుద్యోగ పట్టభద్రులకు సేవ చేసే అవకాశం తనకు కల్పించాలని కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో పట్టభద్రులకు న్యాయం చేస్తామని గొప్పలు చెప్పిన కేసీఆర్ పదేళ్ల పాలనలో తీరని అన్యాయం తలపెట్టారని ఆయన విమర్శించారు.బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం నిర్వీర్యం అయిందని ఆయన ఆరోపించారు. ఎన్నికల్లో గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యల పరిష్కారం, ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మీ నారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస రావు, సిరిగినేని కొండల్ రావు, కొత్త తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత పై వచ్చే వదంతులు నమ్మవద్దు

**కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు**

**మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్**

**జమ్మికుంట,ఫిబ్రవరి11,( ప్రజాజ్యోతి ):**



జమ్మికుంట మండలంలో యూరియా కొరత లేదని ఎవరైనా రైతులను మోసం చేయుటకు యూరియా కొరతగా ఉందని ధరలు పెంచుతూ అమ్మినట్లయితే ఎవరు నమ్మొద్దని రైతులకు అవసరాలకు సరిపడా యూరియా నిల్వ ఉందని జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ తెలిపారు.. మంగళవారం జమ్మికుంట పట్టణంలో ఫర్టిలైజర్ షాపులలో యూరియా వాస్తవిక నిల్వలు తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ మాట్లాడుతూ సహకార సంఘాలు, రైతు సేవా కేంద్రాలు, డి సి ఎం ఎస్ లలో 60 టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదని, మంగళవారం అదనంగా 60 మెట్రిక్ టన్నుల యూరియా మండలానికి జిల్లా నుండి కెటాయించడం జరిగిందని రైతులకు సూచించారు...ప్రైవేట్ షాపులలో 180 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదని, యూరియా కొరత ఉందని వచ్చే వాదంతులని రైతు సోదరులు నమ్మ వద్దని, ఎవరైనా ఎరువుల దుకాణం యజమానులు కృత్రిమ కొరతను సృష్టించినట్లయితే తమకు ఫిర్యాదు చేసినట్లయితే, సంబంధిత షాప్ యజమానులు పై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఇంటర్ విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించాలి

**– జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి బి.నారాయణ**

**జగిత్యాల టౌన్ పీబ్రవరి 11,ప్రజాజ్యోతి :**



వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించాలని జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బొప్పరాతి నారాయణ అన్నారు.తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్–711 ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ –2025 ను మంగళవారం ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన అధ్యాపకులకు ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి పెంచేలా,పరీక్షల పట్ల భయం పోగొట్టేలా ప్రేరణ తరగతులు నిర్వహించి,చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రతిరోజు స్టడీ అవర్స్, టెస్టులు పెట్టాలాని, విద్యార్థులు వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ప్రతి అధ్యాపకుడు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వి. నర్సయ్య, ప్రధాన కార్యదర్శి డా.పి.తిరుపతి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నంచర్ల రాజేష్, రాష్ట్ర కార్యదర్శి ఎం. విజేందర్ రావు, సిహెచ్ నర్సయ్య,రాజేంద్ర ప్రసాద్, ప్రమోద్ కుమార్, రామ్ ప్రసాద్, తిరుపతి, రాజమౌళి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యత శిబిరంలో మెరిసిన జగిత్యాల మహిళ డిగ్రీ కళాశాల విద్య కుసుమాలు

**జగిత్యాల, ఫిబ్రవరి11, ప్రజాజ్యోతి:**

జాతీయ సమైక్యత శిబిరం –నర్సాపూర్లో పాల్గొన్న శ్రీయ కుమారి, మనీషాప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, (స్వయం ప్రతిపత్తి), జగిత్యాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ఏం.శ్రియా కుమారి, బి జెడ్ సి మూడవ సంవత్సరం , ఎస్. మనీష బి కామ్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలు యువజన క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ ప్రాంతీయ సంచాలకులు, హైదరాబాద్ మరియు వై ఎన్ కళాశాల, నర్సాపూర్ ,పశ్చిమగోదావరి, ఆంధ్రప్రదేశ్ సంయుక్తంగా ఈ సంవత్సరం ఫిబ్రవరి 3 నుండి ఫిబ్రవరి 9 వరకు నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొని విజయవంతంగా పూర్తి చేసుకొని వచ్చిన సందర్భంగా మంగళవారం రోజున కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే. రామకృష్ణ శాలువా, పుష్పగుచ్ఛంతో వాలంటీర్లను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ, 'జాతీయ సేవా పథకం వ్యక్తిత్వ నిర్మాణ వారధిగా వాలంటీర్ల ప్రతిభను పెంపొందిస్తూ ద్వారా సమాజానికి తన వంతు సేవను అందించేందుకు కృషి చేస్తుందని' తెలియజేశారు. జాతీయ సమైక్యత శిబిరంలో మెరిసిన జగిత్యాల మహిళ డిగ్రీ కళాశాల విద్య కుసుమాలు శ్రీయ కుమారి, మనీషాలను మరియు దీనికై కృషి చేసిన ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.జి. శ్రీలత,ఎన్. సంగీతా రాణి ,డి. సుజాత లను అభినందించారు.ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు డా.ప్రమోద్ కుమార్, చంద్రయ్య , డా. వరప్రసాద్, డా. వాసవి, నీరజ, రామచంద్రం, మల్లికార్జున్, జమున తదితర అధ్యాపక బృందం వాలంటీర్లకు అభినందనలు తెలిపారు.



# చిలుకూరి బాలాజీ ఆలయం అర్చకుని పై డాడిని ఖండిస్తూ నిరసన తెలిపిన భారత్ సురక్ష సమితి నాయకులు

**జగిత్యాల అర్బన్ ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి :**

భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో స్థానిక తైసిల్ చౌరస్తా వద్ద సోమవారం సాయంత్రం 6 గంటలకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్లోని ప్రసిద్ధ చిలుకూరి బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడి చెయ్యడం దురదృష్టకరం. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నం. దైవసేవలో నిమగ్నమైన రంగరాజన్ను బెదిరించి దాడి చేయడం అమానుషమన్నారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి వారిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ACS రాజు, పుప్పాల సత్యనారాయన, ముసిపట్ల లక్ష్మీ నారాయణ, సింగం గంగాధర్, వేముల పోచమల్లు, చిట్ల గంగాధర్, బాషెట్టి ప్రభాకర్, రాపర్తి రవి, బండారి మల్లికార్జున్, ఎడమల వెంకట్ రెడ్డి, గాధాసు భూమన్న తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో హోమం

**★ హోమం చేస్తుండగా పలు అవతారాల్లో దర్శనమిచ్చిన దేవతామూర్తులు**

**★ అధిక సంఖ్యలో పాల్గొని వీక్షించిన భక్తులు**

**జగిత్యాల్ టౌన్, ఫిబ్రవరి 11,(ప్రజాజ్యోతి)**









జగిత్యాల పట్టణం పురాని పేటలోని శ్రీ ఆంజనేయ శివపంచాయత లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో మంగళవారం రోజున వజారోహణము బలి హరణము, శ్రీ నరసింహసుదర్శన హోమంను ఘనంగా నిర్వహించారు. ఈ హోమం భక్తులు చేస్తున్నప్పుడు హోమంలో శ్రీకృష్ణ అవతారం, ఆంజనేయ స్వామి వారు ధ్వజారోహణ అవతారంలో దర్శనమిచ్చారు మరియు గరుడ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు, ఈ దర్శన భాగ్యాలను భక్తులు వీక్షించి తన్మయం చెందారు. ఈ హోమం యొక్క విశిష్టతను ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీ నరసింహస్వామి ఉపాసకులు శ్రీ పూర్ణ చంద్ర్ చార్యులు వివరిస్తూ. అగ్నౌ ప్రాస్తాహుతి స్సమ్యగా దిత్యముపతిష్ఠతే।ఆదిత్యా జ్జాయతే వృష్టిః వృష్టేరన్నం తతః ప్రజాః॥ హోమంలో సమంత్రకంగా అగ్నిలో సమర్పించిన ఆహుతులు ఆదిత్యుని చేరతాయి. సూర్యుని వల్ల వర్షం కలుగుతుంది. వర్షం వల్ల ఆహారం పుడుతుంది. ఆహారం తీసుకొని ప్రజలు వృద్ధి చెందుతున్నారు.యజ్ఞయాగాది క్రతువుల వల్ల కలిగే ఫలితాలు అనేకం అని వివరించారు అలాగె భక్తులు దేవాలయలను సందర్శించినప్పుడు సంప్రదాయ దుస్తులు దరించి, ఆడవారు జుట్టు విర బోసుకొని రాకుండా ఉండాలని వివరించారు మన సంప్రదాయంను మనం పాటిస్తూ మన పిల్లలకు కూడా నేర్పించాలి అని తెలిపారు అలాగే చిన్నప్పటినుండే పిల్లలకు దేవుని మీద భక్తి మార్గం ను నేర్పిస్తే పిల్లలు పెద్ద పెరిగిన తరువాత వారి భవిష్యత్ బాగుంటుంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ హోమ కార్యక్రమానికి విచ్చేసినటువంటి భక్తులకు ఆలయ సేవకులు ఆలయ ఉత్సవ కమిటీ వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీలో పిహెచ్ డి సీటు సాధించిన గడ్డం నందిని

**మల్లాపూర్ పీబ్రవరి 11, ప్రజాజ్యోతి :**



మల్లాపూర్ మండలంలోని ఓబులాపూర్ గ్రామానికి చెందిన గడ్డం నందిని అనే విద్యార్థిని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పిహెచ్డిలో సీటు సాధించింది.ఓబులాపూర్ గ్రామంలో వ్యవసాయ కుటుంబానికి చెందిన గడ్డం చిన్నరాజం, అంజమ్మల కుమార్తె గడ్డం నందిని పీహెచ్డీలో సీటు సాధించినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.నాలుగు సంవత్సరాల క్రితం వీరి కుమారుడు గడ్డం సిద్ధార్థ ఢిల్లీ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఆల్ ఇండియా ఎస్సీ క్యాడర్లో మొదటి ర్యాంకుతో పీహెచ్డీలో సీటు సాధించాడు.ఇప్పుడు కుమార్తె కూడా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విద్యాలయంలో పీహెచ్డీ సీట్ సాధించడం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. నందిని తన పరిశోధనలో భాగంగా ఆధునిక యుగంలో వ్యవసాయ రంగంలో రైతాంగానికి ఉపయోగపడే నూతన పరిశోధనలు చేసి సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని ఓబులాపూర్ కి చెందిన యువ న్యాయవాది ఎర్ర్ రమేష్ అభినందించారు.క్రమశిక్షణతో వారి పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులను ఓబులాపూర్ గ్రామ ప్రజలు అభినందించారు.

# దేవాలయ పవిత్రతను కాపాడుకునేందుకే సూచిక బోర్డు ఏర్పాటు చేశాం-గ్రామ ప్రజలు



**జగిత్యాల అర్బన్, ఫిబ్రవరి11, ప్రజా జ్యోతి:**

జగిత్యాల మం. అంబారిపేట 300 సంవత్సరాల చరిత్ర్ కలిగిన అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ పవిత్రతను కాపాడుకునేందుకే దేవాలయం వద్ద సూచిక బోర్డును ఏర్పాటు చేశామని, ఏ మతాన్ని గానీ వ్యక్తులను గానీ కించపరచాలనే ఉద్దేశం మా గ్రామస్తులకు లేదని అంబారిపేట గ్రామస్తులు స్పష్టం చేశారు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ముందు అన్య మత ప్రచారం నిషేధం అంటూ సూచిక బోర్డు ఏర్పాటు చేయగా ఆ బోర్డును తీసివేయాలంటూ ఓ వ్యక్తి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆ సూచన బోర్డును తొలగించాలని గ్రామస్తులపై ఒత్తిడి చేయడంతో గ్రామస్తులందరూ అధికారుల చర్యలను ఖండించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు గ్రామ సర్పంచ్ గంగాధర్ హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ తమ గ్రామానికి కొంతమంది అన్యమా ప్రచారకులు వచ్చి గ్రామానికి చెందిన మహిళలను మతం మారాలంటూ ఒత్తిడి తెచ్చారని, ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వారిని గ్రామం నుండి పంపివేశామని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గ్రామ సర్పంచ్ పై ఓ పోలీస్ స్టేషన్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయడం జరిగిందన్నారు. పవిత్రమైన దేవాలయం కొండపై గుర్తుతెలియని వ్యక్తులు శిలువ గుర్తు ఏర్పాటు చేశారని, ఈ విషయంలో కూడా వివాదం చెలరేగిందని గుర్తు చేశారు.పవిత్రమైన ఆలయం వద్ద అన్యత ప్రచారం, అసాంఘిక కార్యకలాపాలు జరగకూడదనే ఉద్దే శంతో తాము ముందస్తు జాగ్రత్త ఈ సూచిక బోర్డును ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. గ్రామస్తుల మనోభావాలకు వ్యతిరేకంగా కొంతమంది కా వాలని తప్పుడు ప్రచారం చేస్తూ అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర మతస్తుల నుండి తమ గ్రామస్తులను, దేవాలయాన్ని, గ్రామాన్ని రక్షించుకోవడం తమ అందరి బాధ్యత అని ఈ విషయాన్ని అధికారులు సహకరించాలని కోరారు.ఎవరైనా మతపరమైన ప్రచారం గానీ మతమార్పిడి పేరుతో ప్రజలకు మభ్యపెడితే కఠినమైన చర్య లు తప్పవని ఈ సందర్భంగా హిందూ సంఘ నాయకులు హెచ్చరించారు ఈ సందర్భంగా హిందూ సంఘం నాయకులు అక్కడికి చేరుకొని వారికి సంఘీభావం తెలిపిన లింగంపేట శ్రీనివాస్, అంకార్ సుధాకర్, వేముల సంతోష్, జిట్టవేణి అరుణ్ కుమార్ గాజోజు సంతోష్, వారికి సంఘీభావం తెలిపారు.

# శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు

### శ్రీ నరసింహ సుదర్శన హోమము..

### గరుడ ప్రసాద వితరణ

### అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించిన భక్తులు







**జగిత్యాల టౌన్,ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి:**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో మంగళవారం రెండవ రోజు బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కోరిన కోరికలను తీర్చే భగవంతుడు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో గరుడ దేవుడికి పూజలు నిర్వహించారు. ఉదయం శ్రీ నరసింహ సుదర్శన హోమం పలువురు దంపతులచే ఘనంగా నిర్వహించారు. అనంతరం ధ్వజ రోహనం, బలిహరణం నిర్వహించిన అనంతరం గరుడ ప్రసాద విశిష్టతను వివరిస్తూ, ఈ గరుడ ప్రసాదమును స్వీకరించడం ద్వారా సంతానం లేని వారికి సంతానం కలుగును అలాగే ఆరోగ్యం బాగా లేని వారికి ఆరోగ్యం బాగుండడం కొరకు, వివాహం ఆలస్యం అవుతున్నవారు త్వరగా వివాహం కావాలని, ఏదైనా పనిలో ఆటంకం జరుగుతుంటే విజయములు చేకూరాలని గరుడ ప్రసాదమును స్వీకరిస్తే అన్ని శుభాలు జరుగుతాయని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఉపాసకులు ఆరుట్ల పూర్ణచంద్ర్ ఆచార్యులు తెలియజేశారు. ఈ గరుడ ప్రసాద వితరణ తర్వాత విచ్చేసినటువంటి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాలన్నింటినీ విజయవంతం చేసినందుకు ఆలయ ఉత్సవ కమిటీ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక సంస్థల్లో బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ఏమ్మెల్సీ కవితకు వినతి పత్రం అంధించిన బీసీ సంగం నాయకులు



**జగిత్యాల అర్బన్ ఫిబ్రవరి 11 ప్రజాజ్యోతి :**

జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీ మెమోరాండం సమర్పించిన జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిసిల జనాభాను తగ్గించి చూపుతూ కులగణన చేపట్టారు. గతంలో బిసిలు 56% ఉంటే ప్రస్తుతం సర్వేలో 46% చూపించి బిసిల జనాభాను తగ్గించారు. కులగణనను, బిసిల జనాభాను ఎందుకు తక్కువ చేసి చూపించారు. గత సమగ్ర కుటుంబ సర్వేలో లెక్కలతో పోలిస్తే ఇప్పుడు బిసిల జనాభా ఎందుకు తగ్గింది. తెలంగాణలో 3.32 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరే కాకుండా 62 లక్షల మంది ఒకటవ తరగతి నుండి 17 ఏళ్ల వయసు వారు ఉన్నారు. వీరందరితో కలిపి 4,33,29,722 బిసిలు ఉన్నారు. కానీ కులగణన సర్వేలో తక్కువ చూపించారు. కావున సర్వే జరగని ప్రాంతాల్లో తిరిగి రీసర్వే జరిపించాలని బిసి సంఘం డిమాండ్ చేస్తోంది. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా బిసిలు ఉన్నారు. తమిళనాడు సలహాలు కేంద్రాన్ని ఒప్పించి బిసిలకు 42% రిజర్వేషన్ కల్పించి దానికి చట్టబద్ధత కల్పించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలి. కామారెడ్డిలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బిసి లకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి. బిసి లకు బిసి ఫెడరేషన్లు బిసి కార్పొరేషన్లను ఏర్పాటు చేసి బిసి లకు సబ్సిడీతో కూడిన ఋణాలను అందించి అంతరించిపోతున్న బిసి కుల వృత్తులను ఆదుకోవాలి. కేంద్రంలో జనగణనతో పాటు కులగణన కూడా చేపట్టాలి దేశంలోని ప్రతి సామాజికవర్గాలవారికి వారి వారి జనాభా అనుగుణంగా విద్య, ఉద్యోగ రాజకీయరంగాల్లో ప్రాతినిథ్యం కల్పించాలి. 75 సంవత్సరాలు గడిచినా ఇంతవరకు రాజ్యాంగ బద్ధమైన హక్కులు, వాటా ఎందుకు ఇవ్వడం లేదు. బిసి లకు అన్ని రంగాలలో జనాభా ప్రకారం ప్రకారం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం.

1) కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి.

2) బిసి లకు స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి బిసికి సబ్సిడీతో కూడిన ఋణాలను అందజేయాలి.

3) కేంద్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి.

4) బిసి లకు ఇస్తున్న హామీలకు చట్టబద్ధత కల్పించాలి.

5) బిసి కులవృత్తులకు సబ్సిడీతో కూడిన ఋణాలు అందించాలి.

6) బిసి ల జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలి.


ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ నారాయణ, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళాj సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, జగిత్యాల బిసి సంఘం దుబాయ్ ఎన్నారై, యాగండ్ల రమేష్ గౌడ్, కాసారం సతీష్ గౌడ్పాలెం జలంధర్ హరీష్ గౌడ్ బిసి సంఘం రొట్టె శ్రీధర్, లింబాద్రి గౌడ్, ఆంజయ్య, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం కడురమణీయం శ్రీ మల్కిఖార్జుని కళ్యాణం

### – భక్తి శ్రద్ధలతో అగ్నిగుండం దాటేరు

### – జాతర మహోత్సవానికి సర్వం సిద్ధం

### – కళ్యాణని కనులరా తిలకించండి







**మల్లాపూర్ ఫిబ్రవరి 11, ప్రజాజ్యోతి:**

మల్లాపూర్ మండలంలోని రత్నాపూర్ గ్రామంలో పడమటి కొండపై కొలువుదీరిన మల్కిఖార్జున స్వామి జాతర మహోత్సవాలు నేటి నుంచి 15 వరకు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సంగెం గ్రామంలో ఊరేగింపుగా స్వామి వారు బయలుదేరి రత్నాపూర్ గ్రామానికి చేరుకుంటారు. గ్రామస్తులు స్వామివారికి ఘనంగా స్వాగతం పలికి రోడ్లపై పట్టువస్త్రాలు పరిచి వాటిపై పడుకోగా స్వామివారిని వారిపై నుంచి తీసుకెళ్లడం ఒక ఆచారంగా జరుగుతోంది. ఊరేగింపుగా స్వామి వారిని ఆలయానికి తీసుకెళ్తారు.బుధవారం ఉదయం స్వామి వారి కళ్యణ మహోత్సవం కన్నుల పండువగా వేదపండితుల సమక్షంలో నిర్వహించనున్నారు.అనంతరం మహిళలు బోనాలతో తరలివచ్చి స్వామి వారికి సమర్పించి మొక్కులను తీర్చుకుంటారు.గురువారం రాథోస్తావన్నీ అంగరంగ వైభావంగా నిర్వహిస్తారు.శుక్రవారం రాత్రి 12 గంటలకు భక్తి శ్రద్ధలతో భక్తులు అగ్నిగుండాలు నిర్వహిస్తారు. అగ్నిగుండాల అనంతరం స్వామివారికి నాగవెల్లి కార్యక్రమాన్ని జరిపిస్తారు.శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించి హోమం, పూర్ణాహుతి జరిపించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేస్తారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు.

**ఆలయ చరిత్ర్..** శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మించకముందు శ్రీ మల్కిఖార్జున స్వామివారు నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం రత్నపూర్ లో పూర్వం పూజారి లింగన్న ఇంట్లో దూదిఖండెలో దర్శనమిచ్చినట్లు ఆనాటి ప్రజలు చెబుతుంటారు. ఆ రోజుల్లో పూజారి లింగన్న ఇంటినే ఆలయంగా మార్చుకుని స్వామి వారికి పూజలు జరిపిస్తూ స్వామివారి కృపకు పాత్రులయ్యారు. దూది ఖండెలలో దర్శనమివ్వడంతో దూది ఖండేలా మల్లన్న స్వామి అని కూడా పిలుస్తుంటారు. నాటి నుంచి ఈనాటి వరకు మాఘమాస పౌర్ణమి నుంచి 5 రోజులు జాతర మహోత్సవాన్ని గ్రామస్తులు నిర్వహిస్తున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మించడంతో రత్నాపూర్ తో చుట్టుపక్కల ఉన్న గ్రామాలు ముంపునకు గురవుతాయని అధికారులు చెప్పడంతో మల్కిఖార్జున స్వామిని గుర్రానికి కట్టి వదిలిపెట్టారు. ఆ గుర్రం మల్లాపూర్ మండలానికి ఐదు కిలోమీటర్ల దూరంలో పడమటి దిశగా ఉన్న కొండపై తూర్పు దిశ వైపు నిలబడి ఆగడంతో అక్కడే శ్రీ మల్కిఖార్జున స్వామి ఆలయాన్ని నిర్మించినట్లు తెలిపారు. ముంపునకు గురైన రత్నాపూర్ గ్రామస్తులు కొండకు దిగువన ఉన్న ఖాళీ స్థలంలో నూతన రత్నాపూర్ గ్రామం ఏర్పాటు చేసుకున్నారు.

**–మద్యం,మాంసం బంద్..** స్వామివారి జాతర సమయంలో గ్రామస్తులందరు పోచమ్మ ఆలయంలో ఏడు బోనం తీసి మొక్కులు చెల్లించుకుంటారు. మొగిలిపేట్ గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి,గంగా జలాన్ని తీసుకు వచ్చి ఇంటిని శుద్ధి చేసుకుని మద్యం,మాంసం ముట్టకుండా స్వామివారిని కొలుస్తారు. స్వామివారికి కోడెలను, మేకపిల్లలను కట్టేసి మొక్కులు చెల్లిం చుకుంటారు.

**భక్తులకు అన్ని ఏర్పాట్లు.. మల్కిఖార్జున దేవాలయ కమిటీ సభ్యులు**

జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశాం.నిర్మల్, నిజామాబాద్,కరీంనగర్, జగిత్యాల జిల్లా ల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారు. వారి సౌకర్యార్థం పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశాం. తాగునీటి సమస్య, రాత్రి సమయంలో కరెంటు సమస్యలు లేకుండా ఏర్పాటు చేశాం.

**కళ్యాణని కనులరా తిలకించండి..**
**ఆలయ ప్రధాన అర్చకులు**
**కుడుకల శివకుమార్**



కమనీయం,కడురమణీయం మల్కిఖార్జున స్వామి కల్యా ణోత్సవం. ఐదు రోజులు జరిగే ఉత్సవాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రు లు కావాలి. కోరిన కోరికలు తీర్చే మల్లికా ర్జున స్వామికి జాతర వైభవంగా నిర్వహిస్తాం. స్వామివారి కల్యాణానికి తరలిరండి.